بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 05.08.2022 (Telugu)**

# జల్స సాలానా (వార్షిక బహిరంగ సభ) ఇంగ్లాండ్ 2022 దృష్ట్యా సేవకులు, అతిథులకు ముఖ్యమైన ఉపదేశములు

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 05.08.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. 2019వ సంవత్సరం తర్వాత మరల ఈ సంవత్సరం జల్స సాలానా (వార్షిక బహిరంగ సభ) ఇంగ్లాండ్ విస్తృత స్థాయిలో జరుగుతుంది. గత సంవత్సరం కూడ పరిమిత స్థాయిలో జల్స జరిగినది. వాస్తవానికి ఈ సంవత్సరం కూడ ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ ఇంగ్లాండ్ వరకే పరిమితమైనది. విదేశీ అతిథులు అతి కొద్ది సంఖ్యలోనే పాల్గొంటున్నారు. కాని అనుమతి వున్నందున మూడు రోజులు ఇంగ్లాండ్‌లోని అన్ని జమాఅత్ నుండి సభ్యులు పాల్గొందురు. ఇన్‌షాఅల్లాహ్. సభ్యులు మంచి సంఖ్యలో పాల్గొంటారని ఆశ గలదు. ఇన్‌షాఅల్లాహ్. కోవిడ్ మహమ్మారి వలన వరుసగా వార్షిక సభ జరగలేక పోయెనని అందరికి తెలుసు. కనుక జల్స శుభములను మనము వరుసగా పొందలేకపోయాము. ఒక సంవత్సరం పూర్తిగా ప్రయోజనము పొందలేక పోయాము.

సభికులందరు అన్ని రకాల జాగ్రత్త సూచనలను అవలంభించవలెనని, మాస్క్ ధరించవలెనని, వస్తు పోతూ నిర్వహకుల తరపున ఇవ్వబడుతున్న హోమియోపతి మందులను తప్పకుండా తీసుకొని వాడవలెనని హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా సూచించారు. ఇలాగే సేవకులను ఉద్దేశించి ఇట్లు సూచించిరి. జల్స కొరకు ఉద్యోగులు. స్వచ్ఛంద సేవకులు తమ సమయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథుల కొరకు త్యాగము చేస్తున్నారు. సాధారణంగా జల్స కంటే ఒక వారము ముందటి ఖుత్బాలో నేను కొన్ని విషయములను సూచిస్తుంటాను. కాని గత ఖుత్బాలలో ఇటువైపు దృష్టి సారించలేక పోయాను. కనుక నేడు దీని గురించి కొన్ని విషయములను ప్రస్తావించెదను. మనము ఈ విషయములను దృష్టియందుంచుకున్నచో జల్సతో నిజమైన రీతిలో ప్రయోజనము పొందగలము. ఇన్‌షాఅల్లాహ్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశము మేరకు ఈ జల్స ఏదో ప్రాపంచిక జాతర కాదు. అల్లాహ్, అతని ప్రవక్త విషయములను వినుటకు, వాటిని ఆచరించుటకు మనమందరము ఈ సభ కొరకు ఇక్కడ సమావేశమైనాము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. జల్స పనులు కేవలం జల్స జరుగుతున్న మూడు రోజులలో మాత్రమే జరగడం లేదు. చాలా వారముల ముందే పనులు మొదలవుతాయి. ఎలా పనులు జరుగుతున్నవో ఎమ్.టి.ఏ. తమ వార్తలలో, చిన్న చిన్న క్లిప్స్‌ల రూపంలో ఇప్పుడు ప్రసారము చేస్తుంది. కొన్ని పనులు బయటి కంపెనీల ద్వారా, గుత్తేదారులతో చేయించబడుతాయి. కాని మిగతా పనులన్నిటికి సభ్యులు

స్వయంగా రావలసి వుంటుంది. ఇందుకు స్వచ్ఛంద సేవకులు ఉచితంగా తమ సమయమును త్యాగము చేస్తారు. సేవకులు తమ సేవలందిస్తారు. ప్రపంచములో చాలా సంస్థలు మాకు స్వచ్ఛంద సేవకులు లభించవలెనని ప్రయత్నిస్తారు. కాని అహ్మదియ్య జమాఅత్ చరిత్ర ఇందుకు భిన్నంగా వున్నది. సేవకులు అధిక సంఖ్యలో వస్తున్నందున వారిని అదుపు చేయడమే చాలా కష్టమవుతుంది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అతిథ్య విభాగము భవిష్యత్తు కొరకు ఒక విషయమును తప్పక గుర్తుంచుకోవలెను. జల్సా కంటే ముందు తర్వాత శ్రమదానం కొరకు అందరిని ఆహ్వానిస్తున్నందున ఆశించినదాని కంటే అధిక సంఖ్యలో సేవకులు వస్తుంటారు. గత ఆదివారమే నిర్వహకులు ఆశించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో హదీఖతుల్ మహ్దీలో సేవకులు చేరినారు. వారి కొరకు భోజనము సరిగ్గా ఏర్పాటు కాలేదని నాకు తెలిసినది. వాస్తవానికి ఇంత మంది గుమికూడినారని నిర్వహకులు ముందుగానే తెలుసుకొని ఏర్పాట్లు చేయవలసి వుండెను. (అనగా ఆతిథ్య విభాగము వారు) ఈ స్వచ్ఛంద సేవకులు భోజనము సమయమున చేరుకోలేదు. వారు ఉదయం నుండే పని చేస్తుండిరి. లేదా అక్కడికి చేరుకొనిరి. నేను గత శుక్రవారము ఖుత్బాలో జల్సా గురించి సూచనలిస్తు పని చేసేవారికి దుఆ చేయాలని చెప్పివుంటిని. కనుక ఒక స్ఫూర్తితో వెంటనే ప్రజలు తమ సేవలందించుటకు చేరుకొనిరని నేను భావిస్తున్నాను. ఉద్దేశమేమనగా వారాంతములో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయవలెనని నిర్వహకులు గుర్తుంచుకోవలెను. ఆతిథ్య విభాగము వారు జల్సా రోజులలో అవసరాని కంటే మించి ఎక్కువ ఆహారము సిద్ధము చేయవలెను. వస్తున్న అతిథులకు మంచిగా మర్యాదలు చేయవలసిన బాధ్యత ఆతిథ్య విభాగము వారి కర్తవ్యము.

సేవకులకు నేను చెప్పదలచిన విషయమేమనగా జల్సాలోని ఈ మూడు రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సేవలకు ఒక స్ఫూర్తితో సేవలందించండి. అధికారులు లేదా అతిథులతో తమ సేవలకు బదులుగా ఎలాంటి ప్రతిఫలము ఆశించకూడదని వారు సదా గుర్తంచుకోవలెను. లభించదు కూడ. కావున అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఈ అతిథులకు సేవలందించవలెను. తమ భార్యా పిల్లలను ఆకలితో పరుండబెట్టి, తాను కూడ స్వయంగా ఆకలితో వుంటూ అతిథికి మర్యాదలు చేసిన అనుచరుణ్ణి స్మరించుకోండి. దీపమును ఆర్పి తాము భోజనము చేస్తున్నట్లు అతిథికి అపోహ కలిగించిరి. ఈ సత్కర్మను అల్లాహ్ తఆలా ఎంతగా ప్రశంసించెననగా దీని వార్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లంకు తెలిపెను. మరుసటి రోజు ఆ అనుచరునికి వారు సల్లం ఇట్లు తెలిపిరి. రాత్రి మీరు చేసిన మర్యాద పద్ధతిని చూసి అల్లాహ్ తఆలా కూడ హాస్యించెను. అల్లాహ్ తఆలా చాలా ఆనందపడెను. పవిత్ర ఖుర్ఆన్‌లో సైతం ఇటువంటి త్యాగములు చేసేవారి ప్రస్తావన గలదు. వీరు నిస్వార్థముగా సేవలందించిన సేవకులు. ఇటువంటి వారే సఫలమైతారు.

అనుచరులు ఆతిథ్యము చేసే, సేవలందించే విధానములు ఇవి. అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఆతిథ్య మర్యాదలను చేయువారు, అతిథుల హక్కులు చెల్లించుటకు ప్రయత్నించేవారు నిజంగానే అదృష్టవంతులు. ఈ అతిథులు కూడ ఈ కాలపు ఇమామ్ ఆహ్వానమును అందుకొని వచ్చిరి. వీరు అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాటలను వినుటకు వచ్చినారు. వీరు అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుటకు వచ్చినారు. ధార్మికత కొరకు వచ్చినటువంటి అతిథుల కొరకు సేవలందిస్తున్న వీరందరు చాలా అదృష్టవంతులు.

స్త్రీ, పురుషులైన సేవకుల పనుల గురించి హుజూరె అన్వర్ ఇట్లనిరి. పెద్ద సంఖ్యలో విభిన్న మనస్తత్వము గల ప్రజలు ఒక చోట గుమికూడినప్పుడు కొందరు దూకుడు మనస్తత్వము కలిగి వుంటారు మరికొందరు సేవకులతో కఠినంగా వ్యవహరిస్తు ఏదేని వస్తువులను అడుగుతుంటారు. కాని సేవకులు ఎవరితోను కఠినంగా వ్యవహరించకూడదు, ఎవరితోను కఠినంగా సంభాషించకూడదు. ఎంతో

చిరునవ్వుతో సమాధానము ఇవ్వవలెను. అవసరములు తీర్చగలిగినచో తీర్చండి లేనిచో చాలా మృదువు, ఆప్యాయతతో పశ్చత్తాపము తెలుపగలరు. లేదా పై అధికారికి ఆ అతిథి సమస్యను తెలుపగలరు. కొన్ని సార్లు ఈ విషయము చాలా ఇబ్బంది కలిగించును. కాని అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుటకు ఈ పని చేయవలెను, తమ మనోభావాలను అదుపు చేసుకోవలెను, ఇలాగే సేవకులు పరస్పరం కూడ ఎంతో ప్రేమపూర్వకంగా మాట్లాడుకోవలెను.

అధికారులు, పర్యవేక్షకులు కూడ తమ సహాయకులతో చాలా మృదువుగా మాట్లాడవలెను. ఎవరితోనైనా ఏదేని తప్పిదము జరిగినచో ఆప్యాయతతో నచ్చ చెప్పండి. ఈ స్వచ్ఛంద సేవకులు అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు హ౫్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవలందించుటకు వచ్చారని అధికారులు గుర్తించవలెను. ఏదేని విభాగములో ప్రత్యేక అనుభవము లేకున్నను సేవా దృక్పథంతో నిస్వార్థ మనసుతో వచ్చారని వారిని ప్రోత్సహించవలెను. పరస్పరం కలిసి మెలిసి పని చేయుటకు అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక! అధికారులు, సేవకులు మనము సేవాదృక్పథంతో సేవలందించాలని భావించినప్పుడే ఈ స్ఫూర్తి ఏర్పడును. అల్లాహ్ తఆలా అనుగ్రహముతో వారికి సేవలందించు అవకాశము లభిస్తుందని వివిధ శాఖలకు అధికారులుగా నియమించబడిన వారు కూడ సదా గుర్తుంచుకోవలెను. వారు అధికారులుగా కాక సేవకులుగా తమ విధులను నిర్వహించవలెను. తమ సద్గుణములను ప్రదర్శించండి. తద్వారా క్రింది వారు, సహాయకులు సైతం మంచి ప్రవర్తనలు ప్రదర్శించగలరు. అల్లాహ్ తఆలా అందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

హ౫్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులతో మర్యాదగా వ్యవహరించవలెనని చాలా సందర్భములలో ఉపదేశములు చేశారు. ఒక సందర్భమున ఇట్లనిరి. చూడండి! చాలా మంది అతిథులు వచ్చినారు. వారిలో కొందరు మీకు తెలుసు మరికొందరు మీకు తెలియదు. కావున అందరిని మర్యాదస్తులని భావిస్తు అతిథి మర్యాదలు చేయండి. కావున ఈ సూత్రమును స్వచ్ఛంద సేవకులు ప్రత్యేకంగా ప్రజలతో నేరుగా వ్యవహరించే సేవకులు సదా గుర్తుంచుకోవలెను. ప్రత్యేకంగా అతిథి మర్యాదల విభాగము అనగా భోజనము వడ్డించే వారు చాలా గట్టిగా దీనిని పాటించవలెను.

భోజనము గురించి వివిధ సాధారణ ఉపదేశములు చేసిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. మంచిగా ప్రవర్తించుట కేవలం సేవకుల బాధ్యత మాత్రమే కాదు. పాల్గొను వారు కూడ మంచిగా ప్రవర్తించవలెను. సభలో పాల్గొను వారు కూడ మంచిగా ప్రవర్తించవలెనని, ఒకరు మరొకరికి సహకరించవలెనని హ౫్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి. తాను తన ధార్మిక, విద్య, ఆధ్యాత్మిక దాహమును తీర్చుకొనుటకు పాల్గొంటున్నానని ప్రతి సభికుడు ఎల్లప్పుడు గుర్తించవలెను. ఇందుకు హ౫్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిన ఈ విషయమును స్మరించుకోవలెను. ఈ జల్స పూర్తిగా దైవ నిమిత్తమైనది. అందుకే చిన్న చిన్న విషయములలో మనస్పర్థలకు, కలహాలకు పాల్పడకూడదు. సేవకులు కూడ మానవులే. వారితో ఏదైనా పొరపాటు జరిగినచో విస్మరించవలెను. కావున ఎల్లప్పుడు ఈ విషయములను గుర్తుంచుకోవలెను.

ఒక సందర్భమున హ౫్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇట్లు దుఆ చేయండి. ఓ అల్లాహ్! మేము నీతో ఈ ప్రయాణములో క్షేమము, నిష్టాపరతను ఆశిస్తున్నాము. నీకు ఇష్టమున్న కర్మలను చేయుటకు మమ్ములను అనుగ్రహించుము. మనము ఈ విధంగా దుఆ చేసినచో అల్లాహ్ తఆలా మనము ఇక్కడ వుండుటను, ప్రయాణమును శుభములతో పూరించును. కావున ఈ రోజులను దుఆలు, దైవ స్మరణతో పూరించుటకు ప్రయత్నించండి. హ౫్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ప్రతి సందర్భమున చేయు దుఆ నేర్పించిరి. కొందరు తమ గృహములను వీడి

జల్సా శుభములను పొందుటకు వచ్చినారు. వారికి విడిచి వచ్చిన తమ గృహముల గురించి కలత కలుగును. అందుకే వారు సల్లం ఇట్లు దుఆ చేయాలని సూచించిరి. ఓ మా అల్లాహ్! నేను ప్రయాణ కఠినత్వముల నుండి ఆశ్రయము కోరుతున్నాను. అయిష్టమైన, కలత కలిగించు దృశ్యములు, దుష్ట ఫలితము కలిగించు ధనము, కుటుంబ సభ్యులు, ఇష్టము లేని మార్పు నుండి కూడ ఆశ్రయము కోరుతున్నాను. ఇది చాలా గొప్ప దుఆ. ప్రయాణములో తమను తాము అన్ని రకాలుగా సురక్షితముగా వుండుటకు కుటుంబ సభ్యుల రక్షణ కొరకు కూ ఇందులో దుఆ గలదు. ఇటువంటి ఆలోచన, దుఆలతో తమ నాలుకలను స్మరించుకుంటూ ఇక్కడికి వస్తున్న స్త్రీ, పురుషుల వలన ఇక్కడ మంచి శాంతియుత వాతావరణము ఏర్పడును. ఒక వైపు ప్రజలకు మనశ్శాంతి లభించును మరో వైపు అల్లాహ్ తఆలా ప్రతి దుష్ట దృశ్యము నుండి రక్షిస్తాడు. ప్రస్తుతం కోవిడ్ వలన కొంత వ్యాకులత గలదు. అందుకే దుఆల వైపు చాలా ఎక్కువ దృష్టి సారించవలెను. సాధారణ దుఆలతో పాటు ఈ రోజులలో దురూద్ కూడ ప్రత్యేకంగా చదవవలెను. జల్సాలో పాల్గొను స్త్రీ, పురుషులను అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులుగా చేయుగాక!

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |